తీన్మార్
తెలుగు దినపత్రిక

# కార్చిచ్చుతో వ్యవహారం సుమా!

ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ మామూలుగానే కోలాహలంగా ఉంటుంది. కానీ ఈ రోజు మరీ మరీ అతి కోలాహలంగా ఉంది. ఒక్కో వ్యాన్‌లో డజను, అర డజను మందిని చొప్పున తెచ్చి పడేస్తున్నారు. పైకి తిట్టుకోలేక, లోలోపలే సణుక్కుంటూ వచ్చిన వాళ్ల పేర్లు, చిరునామాలు రాసుకుంటున్నారు ఇద్దరు కానిస్టేబుళ్లు. మొత్తానికి అక్కడ అందరి కంటే పోలీసులకే బాధ ఎక్కువగా ఉన్నట్టుంది." నీదే కేసు " ? అని సుబ్బారావు పక్కనున్న అప్పారావుని అడిగేడు. " ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నాం, అందరూ రండి అని అహ్వానిస్తూ మా యోగా సెంటర్ నుంచి పదిమందిమి వలంటీర్లం కరపత్రాలు పంచుతున్నాం. ఇంతలో పోలీసు వ్యాను వచ్చింది. మమ్మల్ని ఎక్కించీసేరు. ఎందుకో, ఏమిటో తెలియదు. బహుశా సిఎం సభకు జనాలు చాల్లేదేమో, అందుకని పట్టుకుపోతున్నారేమో అనుకున్నాం. ఇదిగో, ఇక్కడ తెచ్చి పడీసేరు." అని అప్పారావు వివరిస్తున్నాడు. ఇంతలో పక్కనున్న ఓ ముసలాయన కల్పించుకున్నాడు. " మిమ్మల్ని ఇప్పుడు తెచ్చేరు. మమ్మల్ని తెల్లారకుండానే తెచ్చి పడీసేరు." అన్నాడు. "ఎందుకు సార్ ?" అడిగేడు సుబ్బారావు." ధనుర్మాసం కదా, తెల్లారకుండా నగర సంకీర్తన చేయడం మా భజన సమాజం ప్రతీ ఏడూ చేస్తూంటుంది. మరి ఈ పోలీసులకేమైందో, మమ్మల్ని వ్యాన్‌లో ఎక్కించి ఇక్కడకి తెచ్చేరు. అప్పటికీ మెల్లిగా పాడుకుందామ్రా అని మొత్తుకుంటూనేవున్నాను. ఇదిగో, మా వీరాస్వామి వీరభక్తితో రెండు, మూడు గొంతుకలతో ఘాట్టిగా రామనామము రామనామము రమ్యమైనది రామనామము అనగానే వచ్చేరు వీళ్లు " అని ఆ ముసలాయన గాభరాగా."మేము ప్రభువు శాంతి ప్రవచనాలను ప్రకటించుచూవుంటే ఈ రక్షకభటులు మమ్మల్ని ఇచ్చటకు తెచ్చితిరి. ఓ తండ్రీ ! వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు, వీరిని క్షమింపుడీ, మమ్మల్ని విడుదల చేయించుడీ " అని అందుకున్నాడు ఫాదర్ మరియదాసు. లోపల సిఐ రూమ్‌లో మెల్లిగానే మాట్లాడుతున్నాననుకుని గట్టిగా అరుస్తున్నాడు సిఐ. " టూ టౌన్ లోనూ ఇలాగే ఉందిట. ఈ గవర్నమెంటుకి పనీ పాటూ లేదేమో. తలా, తోకా లేని జీవోలు తేవడం, వాటిని అమలు చేయడానికి మా తల ప్రాణాలు తోకకి రావడం" అంటున్నాడు. షేక్ ఆలీ టీ కొట్టు సెంటర్ ఆ ఏరియాకే ఫేమస్. అక్కడ ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అక్కడికొచ్చి టీ తాగడం దాదాపు అందరికీ ఆనవాయితీ. మామూలుగానే వచ్చేడు పచ్చలరావు అక్కడికి. పార్టీలు వేరైనా, షేక్ ఆలీ టీ మాత్రం అందరికీ మహా ఇష్టం. అందుచేత అక్కడికొచ్చిన వాళ్లెవ్వరూ పోట్లాడుకోరు. మర్యాదపూర్వకంగానే అభిప్రాయాలు ప్రకటిస్తారు. అసెంబ్లీలో తన్నుకునేవాళ్లంతా ..షేక్ ఆలీ టీ తాగితే సభా మర్యాదను కాపాడడం తేలిక అని అక్కడి మేధావుల అభిప్రాయం. " ఇదేటిది ? పున్నేనికి పోతే పాపం ఎదురైనట్టు అయింది మావోడికి ? ఇదేటి కర్మరా బాబూ అని అందరవ్వూ కలిసి దుక్కపడ్డానికి ( దుఃఖ పడడానికి) ఎల్తే అదేటి కరమవ్వో గాని ముగ్గురు సచ్చిపోనారు. ఆ ముందురోజు గావ్వోలు ఆరుగురో, మరెంతమందో కాలవలో బడి సచ్చిపో నారు. ఇప్పుడది సాల దన్నట్టు మావోల్లమీద కేసులెడతన్నారు. సిస్సీ! పనికిమాలిన పాలన!" అంటున్నాడు పచ్చలరావు."ఇలా ప్రజల హక్కుల్ని కాలరాసే చట్టాలు చేయడం దుర్మార్గం. ప్రజాస్వామ్య వాదులంతా తీవ్రంగా ఖండించాలి" అంటున్నాడు అరుణకుమార్ . ఆ కుర్రాడు ఈ మధ్యనే కొత్తగా కమ్యూనిస్టు అయాడు. ఆ పక్కనే ఉన్న సామాన్యరావు "బాబూ! పెజాస్వామ్య వాదులంతే ఎవులు బాబూ? ఆలెక్కడుంతారు ? ఆలెందుకు కండించాల? మావ్వు ఎందుకు ఆ పని సెయ్యకూడదు?" అని అరుణకుమార్‌ని అడిగేడు. అప్పుడు అరుణకుమార్ తమాయించుకుని "మనమంతా ప్రజాస్వామ్య వాదులమే. మనమందరమూ ఖండించాలి" అని క్లారిఫికేషన్ ఇచ్చేడు. "అదిగదీ, అలగ సెప్పు మాకు అరదం అయేలాగ" అని మెచ్చుకున్నాడు సామాన్య రావు. తన కొట్టుముందు జనం రద్దీ గనుక పెరిగితే తన కొట్టునే మూయించేస్తారేమో అని మరోపక్క కంగారు పడుతున్నాడు షేక్ ఆలీ. కంగారు తగ్గదు, వ్యాపారం మానుకోలేడు. అదీ అతడి సంకట పరిస్థితి. ఈలోపే అక్కడికొచ్చేడు నవరత్నారావు. అక్కడ జరుగుతున్న చర్చను ఫాలో అయేడు. అందరూ తమ నేత తీసుకున్న నిర్ణయాన్ని, జారీ చేసిన జివోని గురించే తిట్టుకుంటున్నట్టు గ్రహించేడు. లోలోపల కొంత గాభరా పడ్డాడు. కానీ తమాయించుకుని " మావోడెవుడను కున్నావు ? ఎలాటోడనుకున్నావు? కడగమృగం లాటోడు. మరంచేతనే ఇలాటి జివో తెచ్చేడు " అని సగర్వంగా ప్రకటించే డు. " ఓరదేటి పోలికరా ? మీ నాయకుడిని మృగంతో పోలుసా_వేటిరా ?" అని సామాన్యరావు అడిగేడు. " మరదే ఇసయం. నీ బోటి సామాన్యులకి అరదం కాదంతే. కడగ మృగం ఏటి సేత్తాది? ఆకులలమలే తింటాది. కానీ అడివిలో పెమాదం వొస్తే ముందుండేది ఆ కడగ మృగమే. టివీలో నిన్న రాతిరే జంతువుల చానెల్లో సూయిస్సేను గదా నేను ? అందుకే నాకరదమైపోనాది మావోడు సేసిన పని ఎనక రగస్యం." అని మరింత గర్వంగా చెప్పేడు నవరత్నారావు."ఓరి! నీకింతకీ ఏటరదమైనాదిరా ?" అని రెట్టించేడు సామాన్యరావు."ఐతే మరి ఇనుకో. అడివికి పెమాదం ఎక్కడి నుంచొత్తాది?" అని నవరత్నా రావు అంటూండగానే అరుణకుమార్ "అడివికి కార్పొరేట్ల మితిమీరిన ధనదాహం వల్లనే ప్రమాదం వస్తుంది" అని జోక్యం చేసుకోబోయేడు. "బాబూ! నివ్వు కాసేపు పల్లకో. ఆడిని సెప్పనీ. ఆర్డరేసింది ఆల్ల నాయకుడే కదా . ముందు ఆడిని సెప్పనీ" అని వారించేడు సామాన్యరావు. మళ్ళీ నవరత్నారావు అందుకున్నాడు. " అడివికి కార్చిచ్చు నుంచి వస్తది పెమాదం. అప్పుడు తతిమ్మా జంతువులన్నీ లగెత్తుతాయి. కానీ మన కడగ మృగం అలా కాదు. మావోడూ అంతే. ఎక్కడా జనాలలో చిచ్చు తలెత్తనివ్వడు. అది పెద్దది కాకుండానే దానిని ఎలాగో ఒకలాగ ఆరిపేత్తాడు. అప్పుడు అంతా పెశాంతంగా ఉంటాది కదా. నవరత్నాలూ బెమ్మాండంగా వచ్చేత్తాయి కదా ! ఆ ఎర్రచొక్కాలోల్లు ఎప్పుడూ రోడ్లమీదకొచ్చి గొడవలు సేత్తూనే వుంటారు. మనలో మాట! అలు సెప్తున్నవన్నీ మన మంచికేననుకో. కానీ మావోడు ఎన్నని సేయగలడు సెప్పు? అటు అదానీని, అంబానీని సూసు కోవాల, ఇటు తన పారిటీ ఎమ్మెల్యేలనీ సూసు కోవాల, మజ్జెలో మోడీగోరికి కోపం రాకుండా కాసుకోవాల, అటు పచ్చసొక్కాల వాల్లనీ ఓ ఆటాడించాల, గబ్బర్‌సింగ్‌కీ అత్తారిల్లు సూపించాల.

# నిబంధనలు పాటించని బార్ షాపులపై చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



హనుమకొండ, జనవరి 12 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గ్రేటర్ వరంగల్ నగరంలోని బార్ అండ్ రెస్టారెంట్ షాపులపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ, రామనగర్ లో డివైఎఫ్ఐ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. నగరంలోని బారుషాపులు సమయ పాలన పాటించడం లేదని ఉదయం ఆరు గంటల నుంచి బార్ షాపులు తెరుస్తూ మళ్ళీ ఉదయం వరకు నడిపిస్తున్నారని వాటిని మూసివేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు డివైఎఫ్ఐ తరపున ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమన్నారు. ఇప్పటివరకు ఒక షాపును తనిఖీ చేయలేదని వాళ్ల మీద ఎందుకు చర్యలు తీసుకోవడంలో వెనకాడుతున్నారని అందులో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల కనుసన్నల్లోనే బార్ షాపుల నిర్వహణ జరుగుతుందని, అందుకే బార్ షాపులో యజమాన్యాలు రెచ్చిపోతున్నారని, ఎక్సైజ్ కార్యాలయాలకు కూత వేటు దూరంలోనే బార్ షాపులు తెల్లార్లు తెరుస్తుంటే ఎందుకు వారి మీద చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బార్ షాపులో కస్టమర్లకు సప్లై చేసే ఫుడ్డులో నాణ్యత పాటించడం లేదు అధిక ధరకు వసూలు చేస్తూ దోచుకుంటున్నారు. అందులో స్టోరేజీ చికెన్, మటన్ తినుబండారాలను విక్రయిస్తున్న అధికారులు ఎందుకు తనిఖీలు చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బార్ షాపులపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.

# యువతకు చోదకశక్తి స్వామి వివేకానంద

## మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



మహబూబాబాద్, జనవరి 12 (తీన్మార్ న్యూస్): మనిషిగా మేలుకో, బలహీనతల్ని తొలగించుకో, పౌరుషాన్ని ప్రసాదించికో, లే లెమ్మంటూ యువతను జాగృతం చేసిన స్వామి వివేకానంద నవభారతావనికి ముందుండి నడిపే చోదకశక్తిగా నిలిచారని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. శుక్రవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 161వ జయంతిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిర్వహించారు, వివేకానంద చిత్ర పటానికి తస్లీమా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ దేశాభివృద్ధి యువశక్తి పైనే ఆధారపడి ఉందని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన యువతకు మార్గదర్శకుడని తస్లీమా అన్నారు. యువకులు సమాజంలో ఎదురయ్యే అడ్డంకులకు తలొగ్గకుండా ధైర్యంగా ఎదురొడ్డి నిలవాలని తస్లీమా సూచించారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, యువకులు, రిజిస్ట్రేషన్ దారులు, తదితరులు ఉన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ తో ఐటిసి కంపెనీ ప్రతినిధుల భేటీ

## – పేపర్ ఫ్యాక్టరీ రికార్డులను పరిశీలించిన కంపెనీ ప్రతినిధులు



ములుగు, జనవరి 12 (తీన్మార్ న్యూస్): శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లాకు విచ్చేసిన ఐటీసీ కంపెనీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఛాంబర్ లో పూల మొక్క తో స్వాగతం పలికారు. అనంతరం ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్ లోని బిల్ట్ పరిశ్రమ పునరుద్ధరణలో భాగంగా ఐటిసి కంపెనీ (ఇండియన్ టొబాకో కంపెనీ) ప్రతినిధులు కమలాపురం బిల్ట్ పరిశ్రమకు సంబంధించిన రెవెన్యూ రికార్డ్స్ పరిశీలించారు. పరిశ్రమ కు సంబంధించిన వివరాలు సర్వే నంబర్ లు ఇతర అంశాలు ఐటీసీ కంపెనీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ బృందం ప్రతినిధులు ఫైనాన్స్ జిఎం,అవినాష్ జౌరి, లీగల్ జిఎం అమిత్ కుమార్, డిప్యూటీ జి ఎం డా. ఉషారాణి, లీగల్ ఆకాష్ జైన్, కలెక్టరేట్ కార్యాలయ ఇన్చార్జి ఏవో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



కోదాడ జనవరి 12 ( తీన్మార్ న్యూస్): పండుగల సందర్భంగా నిర్వహించే పోటీలతో ప్రజల్లో ఐకమత్యం పెంపొందుతుందని కోదాడ మున్సిపల్ కమిషనర్. వెంకటేశ్వర నాయక్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని 19వ వార్డు తిరుమల హాస్పిటల్ వెనకాల వీధిలో స్థానిక కౌన్సిలర్ కోళ్ల. ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో అందరు కలిసి ఐకమత్యంగా వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని వాటిని భవిష్యత్తు తరాలకు అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు బహుమతులు అందజేసిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోళ్ల.ప్రసన్నలక్ష్మి, కోటిరెడ్డి, సామినేని ప్రమీల, డి.సీ వెంకటేశ్వర రెడ్డి,బ్రహ్మారెడ్డి, దేగ కొండయ్య, పోటు. రంగారావు, వీరబాబు, డాక్టర్. సురేష్, పబ్బిశెట్టి. రమేష్, రామ తులసి, ప్రవీణ, హేమలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో మొదటి ఐదుగురు విజేతలకు మొదటి బహుమతులు బహుమతులు అందజేశారు.

# ప్రభుత్వ,దేవాదాయ భూములను కాపాడుకోవాల్సిందే

- నష్టపోయేవారికి పరిహారం అందిద్దాం
- సంత భూమి భూ పరిష్కారం కోసం మున్సిపల్ కౌన్సిల్లో ప్రత్యేకంగా తీర్మానించండి
- పెబ్బేరు మున్సిపల్ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




పెబ్బేరు, జనవరి 12(తీన్మార్ న్యూస్): నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, దేవాదాయ, భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వాటిని ప్రభుత్వ పరం చేసుకునే సమయంలో ఎవరికైనా నష్టం కలిగి ఉంటే నష్టపరిహారం చెల్లించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు పట్టణంలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గత ఐదేళ్ల కాలంలో మేము కౌన్సిలర్లుగా కొనసాగే మే తప్ప ఏ వార్డులోను అభివృద్ధి పనులు జరగలేదని విద్యుత్ సమస్యలు వార్డు వార్డున ఉన్నాయని మురికి కాలువ నిర్మాణం రోడ్డు వెడల్పు లాంటి అనేక సమస్యలు అలాగే పెండింగ్లోనే ఉన్నాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ప్రతి సమస్యపై దృష్టి సారించి అందుకు సంబంధించి పరిష్కారానికి కావాల్సిన చర్యలను చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో ఆవాసాలను చిరు వ్యాపారాలను కోల్పోయిన బాధితులందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మున్సిపల్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుందామని సూచించారు. సంత భూమి విషయంలో పూజారికి, ఆలయ భూములకు, మున్సిపల్ కు మధ్యన దళారులు ప్రవేశించడం ద్వారానే మధ్యవర్తుల మోసపూరిత మాటల వల్లనే సమన్వయం లోపించి సమస్య తీవ్రమైందని త్వరలోనే అందుకు సంబంధించిన వారందరితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. సంత భూమి విషయంలో మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు అందరూ ప్రత్యేక తీర్మానం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గాంగ్ వార్ మున్సిపల్ చైర్మన్ కరుణ, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, వైస్ చైర్మన్ కర్రెస్వామి, తహశీల్దార్ లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల పేపర్లను కరెన్సీగా మారుస్తామంటూ ఘరానా మోసం.. నలుగురు సభ్యుల ముఠా అరెస్ట్



ఆదిలాబాద్:కరెన్సీ నోట్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. తెల్ల పేపర్లను కరెన్సీ నోట్లుగా మారుస్తామంటూ ఘరానా మోసాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యులకు చెందిన ముఠాను ఆదిలాబాద్ ఇచ్చోడ పోలీసు అరెస్టు చేశారు. వారిలో ఓ మహిళ కూడా ఉంది. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుల వద్ద రెండు లక్షల పదివేల నగదు పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాజం పేటకు జంగుకు వద్ద రూ. 5 లక్షలు తీసుకుని ఈ ముఠా టోకరా పెట్టింది. రూ. 5 లక్షలు ఇస్తే కోటీ రూపాయలు చేస్తామంటూ అతడికి ఆశ చూపించింది. అతడిని నమ్మించేకు ముందుగా మూడు వంద నోట్లను కెమికల్ కలిపి ఆసలు వి చూపించింది. దీంతో ఈ ముఠాను నమ్మిన జంగు మొదట మూడు లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత అతడిని మరో రూ. 7 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు జంగు పోలీసలను ఆశ్రయించగా అసలు విషయం బట్టబయలైంది. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు పోలీసులు ఈ ముఠాకు చెందిన నలుగురిన అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. రెండు లక్ష పదివేలు స్వాధీనం చేసుకున్నారు.

# వైన్‌షాపులో దొంగతనం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్‌రోడ్డులో గల శ్రీలక్ష్మీనరసింహ వైన్‌షాపులో గుర్తుతెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డాడు. వైన్‌షాపులో ఉన్న రూ.36 వేల నగదు, రూ.29వేల విలువ చేసే మద్యం బాటిళ్లను, ఒక సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లాడు. సీసీ ఫుటేజీల ఆధారంగా దొంగ కోసం పోలీసులు గాలిస్తున్నారు. బుధవారం రాత్రి వైన్స్ నిర్వాహకులు షాపును బంద్‌చేసి వెళ్లారు. అర్ధరాత్రి దాటాక గుర్తుతెలియని వ్యక్తి ముసుగు ధరించి గడ్డపారతో షాపు తాళాలు బద్దలుకొట్టి లోనికి ప్రవేశించాడు. అదే గడ్డపారతో క్యాష్ కౌంటర్‌ను ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.36వేల నగదు ఎత్తుకెళ్లాడు. అంతేకాకుండా దుకాణంలోని రూ.29వేల మద్యం బాటిళ్లను సైతం అపహరించుకెళ్లాడు. సమాచారం అందుకున్న సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రమాకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌తో విచారణ చేపడుతున్నారు. రాచర్లబొప్పాపూర్‌కు చెందిన వైన్స్ యజమాని చిదుగు శ్రీనివాస్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థుల ఆందోళన




కొణిజర్ల: నాలుగు నెలలక్రితం ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పంపించినా కొత్త వారిని నియమించకపోవడంతో వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యాన పాఠాలు జరగక ఇబ్బంది పడుతున్నామంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు జగదీష్ జిల్లా స్థాయి ఉన్నతి మానిటరింగ్ టీమ్ సభ్యుడిగా డిప్యూటేషన్‌పై వెళ్లాడు. దీంతో నాలుగు నెలల నుంచి ఇంగ్లిష్ బోధించే ఉపాధ్యాయులు లేకపోగా, పాఠశాల యాజమాన్య కమిటీ బాధ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కానరాలేదు. ఈమేరకు తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఎదుట బైఠాయించారు. హెచ్‌ఎం శివన్నారాయణ ఈ విషయాన్ని ఎంఈఓ మోదుగు శ్యాంసన్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే ఉపాధ్యాయుడిని నియమిస్తామని, అప్పటివరకు కొణిజర్ల ఉపాధ్యాయుడు పాఠాలు బోధిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని పెద్ద మునగాల జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయురాలిని డిప్యూటేషన్‌పై గుబ్బగుర్తి పాఠశాలకు కేటాయించారు.

# మీ-సేవ కేంద్రం ఎదుట ఆందోళన



మహబూబ్‌నగర్ :స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మీ-సేవ కేంద్రం నిర్వాహకుల పనితీరు బాగా లేదంటూ మధ్యాహ్నం కొద్దిసేపు ప్రజలు ఆందోళనకు దిగారు. మహబూబ్‌నగర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 200 మంది అక్కడి రాగా కేవలం 40 మందికి మాత్రమే ఆధార్‌లో కొందరివి ఈ-కేవైసీ, మరికొందరివి అప్‌డేట్, ఇంకొందరివి కొత్తగా నమోదు చేశారు. దీంతో మిగతా వారు తమకు ఎప్పుడు అవకాశం కల్పిస్తారని నిర్వాహకులను నిలదీశారు. అలాగే వృద్ధులు,దివ్యాంగులు, బాలింతలు,మహిళల పట్ల దురుసుగా వ్యవహరించారని వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఆధార్ జిల్లా ఈడీ ఇలియాస్ అక్కడికి చేరుకోగా వారు వాగ్వాదానికి దిగారు.చివరకు బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీఇవ్వడంతో శాంతించారు. అనంతరం మరో 20 మంది వివరాలను నమోదు చేసుకోగా మిగతా వారు వెనుదిరగాల్సి వచ్చింది.

# ఎసిబి వలలో చిక్కిన జిల్లా రవాణా శాఖ అధికారి




యాదాద్రి భువనగిరి, జనవరి 12 (తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో రవాణా శాఖ అధికారి ఎసిబి వలకు చిక్కాడు. పోచంపల్లి మండలం కప్రాయిపల్లి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి నేషనల్ ఫర్మిట్ క్యాన్సిల్ కోసం దరఖాస్తు చేయగా జిల్లా రవాణాశాఖ అధికారి 12 వేలు లంచం డిమాండ్ చేశారు. మరోసారి కలవగా 5000 ఇస్తేనే నేషనల్ పర్మిట్ క్యాన్సిల్ చేస్తానని చెప్పడంతో ఆయన ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ ట్రాప్ లో భాగంగా ఈరోజు ప్రవీణ్ కుమార్ 5000 రూపాయలు తీసుకొని జిల్లా రవాణా కార్యాలయానికి రాగా ఏజెంట్ సురేష్, అనిల్ అనే వ్యక్తులకు ఇవ్వాలని సూచించడంతో వాళ్లకు ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులను ఇద్దరు ఏజెంట్లు అధికారి సురేందర్ రెడ్డి ఇస్తుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కార్యాలయంలోని విచారణ చేసి స్వాధీనం చేసుకున్న నగదు ఇదేనని నిర్ధారించి కేసు నమోదు చేశారు. కార్యాలయంతో పాటు సురేందర్ రెడ్డి నివాసం ఉ ంటున్న ఆయన ఇల్లు హైదరాబాదులోని అబ్సిగూడలో కూడా దాడులు చేస్తున్నట్లు ఏసిబి నల్గొండ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాదు ఎసిబి కోర్టుకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న మల్లికార్జున్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వీలైనంతగా తగ్గించాలి

**– అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



హైదరాబాద్, జనవరి 12 (తీన్మార్ న్యూస్): భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం మన అందరి బాధ్యత అని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పచ్చదనం పెంపునకు ఎంతగా ప్రాధాన్యతను ఇస్తున్నామో, నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వీలైనంతగా తగ్గించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉ న్నాయని తెలిపారు. అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను మన పరిసరాలు, గాలి, నీరు కలుషితం చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రభుత్వ ప్రయత్నాలకు తోడు, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపును విధిగా చేపట్టాలని పిలుపు నిచ్చారు. తన సెక్రటేరియట్ కార్యాలయంతో పాటు, నివాసంలోనూ వీలైనంతగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా గ్లాస్ బాటిల్స్ లేదంటే స్టీల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని ఆమె సూచించారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



కోదాడ రూరల్, జనవరి 12 (తీన్మార్ న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఏంఎస్పీ జిల్లా కమిటీ జిల్లా కమిటీతో పాటు మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా ఇంచార్జ్ తూరగంటి అంజయ్య, అధికార ప్రతినిధి ఏపూరి రాజు ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా కుక్కల కృష్ణను, ఏంఎస్పీ జిల్లా కార్యదర్శిగా బొడ్డు కుటుంబరావు, జిల్లా సహాయ కార్యదర్శిగా కొండపల్లి జానులను నియోజకవర్గం నుండి జిల్లా కమిటీలోకి ఎన్నిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా కొండపల్లి సూరి, అధికార ప్రతినిధి కస్తాల సోము, ప్రధాన కార్యదర్శి మేడేపల్లి సురేష్, ఉపాధ్యక్షులు అమరబోయిన వీరబాబు, కొండపల్లి సైదులు, కార్యదర్శి మంద రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల ఎంఎస్పీ అధ్యక్షుడిగా మీసాల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిది కొండపల్లి ఉపేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా నాయకులు తెలిపారు. నూతన మండల కమిటిని ఏర్పాటు అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సాధిస్తేనే మాదిగ,ఉ పకులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, సామాజిక రాజకీయ, రంగాలలో సమాన న్యాయం దక్కుతుందన్నారు. 30 సం సామాజిక న్యాయ వర్గీకరణ పోరాటంలో మాదిగ, ఉప కులాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసి వర్గీకరణ సాధించుకోవడానికే నూతన మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని బలోపేతం చేస్తున్నామన్నారు.

# వివేకానంద 161వ జయంతి సందర్భంగా

## వీరపట్నం లో రక్తదాన శిబిరం



ఇబ్రహీంపట్నం, జనవరి 12 (తీన్మార్ న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి పురస్కరించుకొని వీరపట్నం లోని వైష్ణవి గార్డెన్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎబివిపి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మారగోని కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం, రక్తదానం చేయడం అంటే ఇంకొకరికి ప్రాణం పోయడంతో సమానం అని అన్నారు. యువకులమైన మనం ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. మనందరం సమాజానికి ఉ పయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని విద్యార్థులు దేశం పట్ల సమాజం పట్ల ఆలోచించాలని విద్యార్థులు విద్యతోపాటు సేవ గుణాన్ని కూడా పెంచుకోవాలని అదే విధంగా స్వామి వివేకానంద చూపిన బాటలో నడుస్తూ సమాజ హితం కోసం పని చేయాలని అన్నారు. మనందరం సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని విద్యార్థులు దేశం పట్ల, సమాజం పట్ల ఆలోచించాలని విద్యార్థులు విద్యతోపాటు సేవ గుణాన్ని కూడా పెంచుకోవాలని అదే విధంగా స్వామి వివేకానంద చూపిన బాటలో నడుస్తూ సమాజ హితం కోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ పృధ్వీ, వీరపట్నం జిల్లా కన్వీనర్ సాయి చరణ్, గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ వంగ సంజీవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీశ్, నగర కార్యదర్శి మహేందర్, నాయకుల శివ, నవీన్, చరన్, దినేష్, వినయ్, అరవింద్, శ్రావణ్, మరియు నాయిని సత్యనారాయణ, పొట్టి.శ్రీరాములు, బీరప్ప, అనిల్, మహేందర్మహేశ్, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను

## సద్వినియోగం చేసుకోవాలి

**– బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము**



పెబ్బేరు, జనవరి 12(తీన్మార్ న్యూస్): పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనీ బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కోరారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో వికసిత్ భారత సంకల్పయాత్ర క్యాలెండర్ ను బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం, అవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయల రుణం, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్,పేద ప్రజల కడుపు నింపేందుకు 5 కేజీ ల బియ్యం, సాంప్రదాయకుల వృత్తులను ప్రోత్సహించేందుకు విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ మరియు బ్యాంకు రుణాలు కల్పించడం, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.వనపర్తి జిల్లా కు రైల్వే లైన్ మంజూరు చేసి, సర్వే కోసం నిధులు కూడా నిధులు కేటాయించారనీ, సోమశిల బ్రిడ్జ్ కు 2000 కోట్లు కేటాయించి పనులు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ వికసిత్ సంకల్ప యాత్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరు యాదగిరి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవరాజు, యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి మాకు కొత్తేమీ కాదు

## స్పీడ్ బ్రేకర్ లాంటిదే : కేటీఆర్



హైదరాబాద్, జనవరి 12 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదు. 420 హామీలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ విమర్శలను, ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టామని చెప్పారు. ఇక స్వయంగా కేసీఆరే అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేరు అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సన్నాహక సదస్సుల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఇవాళ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పాటించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాలకు హాజరైన కేటీఆర్ ప్రజలు తప్పుచేశారని అనడం సరైంది కాదని పార్టీ నాయకులు అలా మాట్లాడకూడదని హితవుపలికారు. రెండుసార్లు బీఆర్ఎస్‌ను గెలిపించింది కూడా మన ప్రజలే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించలేదని అన్నారు. చాలా చోట్ల స్వల్ప తేడాతోనే ఓడిపోయామని గుర్తు చేశారు. ఓటమిని సమీక్షించుకుని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొందామని పిలుపునిచ్చారు. భువనగిరి సీటుతో సహా మెజారిటీ స్థానాలను సాదిద్దామని అన్నారు. ప్రజలు ఫలితాల్లో భిన్నత్వాన్ని చూపించారని.. ఎందుకిలా జరిగిందో విశ్లేషించుకుందామని వ్యాఖ్యానించారు. సమీక్షలో వెల్లడైన అభిప్రాయాలను ఏరోజుకారోజు కేసీఆర్‌కు నివేదిస్తున్నామని తెలిపారు. నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అనుకుంటే కాంగ్రెస్ రెచ్చగొట్టే వైఖరిని ప్రదర్శిస్తోందని కేటీఆర్ తెలిపారు. కుదురుకునే ప్రయత్నం మానేసి ఎలాగోలా కాలం వెళ్లదీయాలని కొత్త ప్రభుత్వం ఎత్తుగడ వేసిందని అన్నారు. అధికారం కోసం అలవిగాని హామీలిచ్చి ఇవాళ అమలు చేయలేక చేతులెత్తేసు న్నారని విమర్శించారు. ప్రజల దృష్టి మరల్చేందుకే శ్వేతపత్రాల పేరుతో నాటకాలాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అసెంబ్లీలో కాంగ్రెస్ విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టామని ఇక స్వయంగా కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేరని అన్నారు. రైతుబంధు రాక, కరెంటు కోతలతో గ్రామాల రైతులు, ప్రజలు అసహనంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. నిరుద్యోగ భృతి, పాలమూరు–రంగారెడ్డి జాతీయ హోదాలపై ప్రభుత్వం నాలుక మడతేసిందని కేటీఆర్ విమర్శించారు. యాసంగి వరి నాట్లకు ఎదురుచూస్తున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రైతుబంధు ఆపేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ధోరణికి నిదర్శనమని అన్నారు. రైతు రుణమాఫీ, పింఛన్ల పెంపును డిసెంబర్ 9 వరకు అమలు చేస్తామని అన్నారని ఏమైందని ప్రశ్నించారు. ఓటమి తమకు కొత్తేం కాదని అది స్పీడ్ బ్రేకర్ వంటిదేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరులను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిలదీయాలని సూచించారు. కారు షెడ్డుకు పోలేదని సర్వీసింగ్‌కు మాత్రమే వెళ్లిందని కేటీఆర్ అన్నారు. పదేండ్లపాటు విరామమెరుగక పనిచేసిన కారు మరింత స్పీడ్‌గా వెళ్లేందుకు సర్వీసింగ్‌కు పోయిందని వ్యాఖ్యానించారు. రాబోయే పార్లమెంటు, స్థానిక ఎన్నికల్లో జయకేతనం ఎగురవేసేలా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సరైన ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సే అని వ్యాఖ్యానించారు.

# దర్గా దగ్గర కనీస సౌకర్యాలు లేక రోజు రోజుకు

## తన ప్రాబల్యాన్ని కోల్పోతుంది

**– రాపోలు నవీన్ కుమార్**



పాలకవీడు, జనవరి 12(తీన్మార్ న్యూస్): పాలకవీడు జానపహాడ్ షహిద్ దర్గా ను శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ హుజుర్నగర్ నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్ సందర్శించి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అయిన జాన్ పహాడ్ దర్గా దగ్గర కనీస సౌకర్యాలు లేక రోజు రోజుకు తన ప్రాబల్యాన్ని కోల్పోతుంది అని పారిశ్రామిక వాడగా పేరు గాంచిన ఈ ప్రాంతంలో ఆ పరిశ్రమలు ఈ యొక్క అభివృద్ధి కి సంబంధించిన చర్యలు తీసుకోవాలి అని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో జరగాల్సిన ఉర్సు ఉ త్సవాలు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో నిర్వహించడం వలన తమ ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతూ భక్తుల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజా ప్రతినిదులు తమకు కేటాయించిన ఫండ్ నుండి కొంత దర్గా అభివృద్ధి కోసం ఖర్చు చేయవలసి ఉండాలి. అడ్డగోలు వసూళ్ల నుండి దర్గాని కాపాడి దాని ప్రాశస్త్యాన్ని నిలబెట్టాలి అని, అధికారులు సమీక్షా సమావేశాలకే కాలయాపన చేస్తున్నారు అని దర్గానీ ఆనుకోని మద్యం విపరీతంగా అమ్ముతున్న అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఏంటి అని ప్రశ్నినించారు. ఈ కార్యక్రమం లో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి మల్లేష్ యాదవ్, కర్రీ సతీష్ రెడ్డి, అమరవరపు వెంకటేశ్వర్లు, తక్కెల్ల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులు జాగ్రత్తగా ఆన్లైన్ చేయాలి

**– రామన్నపేట మండలంలో ఆన్లైన్ విధానం పరిశీలన**

**– అధికారులకి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో జాగ్రత్త గా చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా పలు సూచనలు చేశారు. శుక్రవారం నాడు రామన్నపేట మండల తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల ఆన్లైన్ విధానం ను పరిశీలించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ జి. జలెందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలి

**– వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి**



పెబ్బేరు, జనవరి 12(తీన్మార్ న్యూస్): క్రీడాకారులు ప్రతిభ కనబర్చి విజయం సాధించేందుకు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో శుక్రవారం ఆర్ పిఎల్–10 క్రికెట్ టోర్నమెంట్‌ను రంగాపురం కాంగ్రెస్ నాయకులు బి రామచంద్రారెడ్డి బౌలింగ్ వేయగా బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రంగాపురం గ్రామంలో టోర్నమెంట్ నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధర్మారెడ్డి,భరత్ కుమార్ రెడ్డి, సాయిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజిత్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, వార్డ్ మెంబర్ ఆంజనేయులు, బాపన్ పల్లి రమేష్, పెంటయ్య నాయుడు, వెంకటరమణ, కోటీశ్వర్ రెడ్డి, కేశవరెడ్డి, ఎండి షకీల్, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, యాపర్ల రామిరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీర దారుఢ్యం మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవచ్చు

**- యాచారం ఎస్ఐ వెంకట్ నారాయణ, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**



యాచారం, జనవరి 12(తీన్మార్ న్యూస్): క్రీడలతో శారీర దారుఢ్యం మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవచ్చు అని యాచారం ఎస్ ఐ వెంకట్ నారాయణ, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శుక్రవారం రోజు యాచారం ఎస్ ఐ వెంకట్ నారాయణ, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ క్రీడ పోటీలతో కుల, మత, బేధం లేకుండా కలిసిమెలిసి ఉంటూ యువత ముందుకు సాగాలని క్రీడాకారులు, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సలహాదారులుగా గోరటి సత్యనారాయణ, గోగికార్ జగదీశ్వర్, గడల రాములు, మాదారం సత్యనారాయణ, కొండాపురం జంగయ్య, కొండాపూరం వెంకటేష్, భూపతి నాగరాజు, జాపాల యాదగిరి లను ఎన్నుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కొండాపురం క్రిష్ణ,తెలుగమల రవి, భూపతి రామకృష్ణ, మోరి లింగం, ఎడ్ల కృష్ణ, సామ మల్లేష్, నూకం కృష్ణ, పగిల వెంకటేష్, ఆర్గనైజర్స్ బండి కాశినాదం, హెచ్ రామకృష్ణ, పంది భరత్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

**- చనిపోవడానికి కారణం మీరే**

**- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మండిపాటు**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, నిరుద్యోగులు చనిపోవడానికి ఈ దరిద్రపు పాలనే కారణమని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మండిపడ్డారు. శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గద్దపాటి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కోట రమేష్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మాడి అనేకమంది నిరుద్యోగులు చనిపోవడానికి కారణమైందన్నారు సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెయ్యక కాలయాపన చేసి టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగిన స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం అయిందన్నారు. ఈ నూతన సంవత్సరం లో కొత్త ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ కల్పన సంవత్సరంగా చేయాలని, నూతన ప్రభుత్వాన్ని కోరారు నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, యువతను మోసం చేస్తుందన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అక్రమ్, పాలాధి కార్తీక్, కర్లపూడి రాము, అవిశెట్టి కిరణ్, గుండాల నరేష్, నాగయ్య శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు అనుమతి ఇవ్వద్దు

**- ప్రజాభిప్రాయ సేకరణ ఆపాలి**

**- అనుమతి ఇస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటం అడినట్టే**

**- కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేత**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు అనుమతి ఇవ్వోద్దని, ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ఆపివేయాలని, అనుమతిచ్చి ప్రజల ప్రాణాలతో చేయగాటం అడోద్దని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వెలిమినేడు గ్రామం చిట్యాల మండలంలోని సర్వేనెంబర్ 302 లో గల భూమిలో వేస్తున్నటువంటి స్టీల్ ఫ్యాక్టరీ విస్తరణకు అనుమతి ఇవ్వకూడదని అనుమతి ఇచ్చినచో అక్కడ వెలువడే నల్లటి దుమ్ము ధూళి చెట్లపై పడి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వన్యప్రాణులకు మూగజీవాలకు అక్కడ వ్యవసాయం చేసుకునే రైతుల పొలాలకు పంటలకు తోటలకు అన్నిటికీ నష్టం వాటిల్లుతుందని, ఇంత మునుపు ఇలాగే ఇదే స్టీల్ ఫ్యాక్టరీ పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో కేసు వేయడం జరిగిందని, అప్పటికేసు ఇప్పటికీ పరిష్కరించకుండానే మళ్లీ కొత్త దానికి పర్మిషన్ ఇవ్వడానికి ప్రజాప్రతి సేకరణ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇటువంటి కంపెనీలను పర్మిషన్ ఇవ్వకూడదని శుక్రవారం నాడు బొంతల అంజిరెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ కొంపెల్లి వెంకటరెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మాజీ చైర్మన్ అంతటి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి మల్లేష్ గౌడ్, నల్గొండ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మరియు వెల్దిసత్తిరెడ్డి కాంగ్రెస్ నాయకులు అందరూ ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు కాలుష్య నియంత్రణ మండలి నల్గొండ పబ్లిక్ హియరింగ్ ఆపాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏబీవీపీ ఆధ్వర్యం లో వివేకానందుని జయంతి వేడుకలు



యాచారం, జనవరి 12(తీన్మార్ న్యూస్): స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఏబీవీపీ మాల్ నగరం ఆధ్వర్యంలో వివేకానంద ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగొని శివ కృష్ణ మాట్లాడుతు భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో, యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుని కృషి అమూల్యం, అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయని భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం, విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూ ఏబీవీపీ ముందుకు నడుస్తోందని అన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా విద్యార్థులు పని చేయాలని, అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ దొంతగోని నారేదర్, గణేష్, గణేష్, వంశీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

**- భాజపా యాదాద్రి జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు**



తుర్కపల్లి, జనవరి 12(తీన్మార్ న్యూస్): మండలంలో పడాల హైస్కూల్లో పిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు సహకారంతో మహిళా మోర్చా వారు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్రావు గారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పథకాలను కళ్లకు కట్టిన విధంగా ముగ్గుల రూపంలో వేశారు. అదేవిధంగా పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలుపుతూ ప్రత్యేక బహుమతులు అందజేశారు. మహిళా అభ్యున్నతే మోడీ లక్ష్యం అన్నారు. మహిళా అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు వివరించి ప్రతి ఒక్కరు కూడా పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అందులో భాగంగా ఉజ్వల గ్యాస్ ఆయుష్మాన్ భారత్ రేషన్ బియ్యం విశ్వకర్మ యోజన లాంటి మరెన్నో పథకాలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధురిచంద్ర లక్ష్మి, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, జక్కుల శ్రీవాణి వెంకటేష్, మేకల లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి సుభాష్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరుగా శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, మేకల శ్రీను, పెండం నరసింహులు, బానోతు నరేందర్, శత్రు నాయక్, దొనికేన రాజు, చాను పాషా, ఆకుల భాస్కర్, పరమేష్, భాస్కర్, వల్లకాటి వెంకటేష్, గోర్ల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# పాత పథకాలకు పాతర వేసి ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడం విడ్డూరం

**- కృష్ణాజలాలపై చౌరస్తాలో చర్చకు రెడీనా**

**- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, జనవరి 12(తీన్మార్ న్యూస్): మొన్నటిదాకా ప్రభుత్వ పాలనలో ఉన్న ప్రజాప్రతినిధులు పాత పథకాలకు పాతర వేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ పథకాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 114 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు షాది ముబారక్ చెక్కులు పొందాలంటే నెలలు నెలలు ఎదురుచూడాల్సి వచ్చేదని, తీరా చెక్కుల పంపిణీ చేసే సందర్భంలో రాత్రి ఫోన్ చేస్తే పొద్దున్నే వనపర్తి జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయం ముందు పడిగాపులు కాసే దుస్థితి ఉండేదని నేడు అలాంటి దుస్థితికి చర్మ గీతం పాడి ఏ మండల కేంద్రంలో ఎక్కడికక్కడ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తారని సంక్రాంతి పండగ ముందు మీకు చెక్కులను అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిన్న మాజీ మంత్రి నిర్వహించిన ఓ ప్రెస్ మీట్ లో కృష్ణా నదిలోని నీళ్లను రైతులకు వదలవచ్చు కదా అని రైతుబంధు రైతు బీమా లను అందించాలని డిమాండ్ చేశారు. సంతోషం కాని కనీస అవగాహనతో మాట్లాడి ఉంటే బాగుండేదని ప్రస్తుతం కృష్ణా నదిలో నీళ్లు లేవన్న విషయం తెలిసి విషయం గుర్తించకుండా ప్రతిపక్షంలో ఉన్నాం కదా ఏదైనా మాట్లాడొచ్చు అనుకుంటే పొరపాటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విషయంపై పెబ్బేరు చౌరస్తాలో రైతుల మధ్యన చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు.ఎన్నికల హామీ కింద నిరుద్యోగ భృతి, 57 సంవత్సరాలకి పెన్షన్ అందజేత రుణమాఫీ పథకాలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన నాయకులు ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామని మరో మహిళలకు సంబంధించిన గ్యారెంటీ పథకాన్ని అమలు చేయబోతున్నామని హామీలు ఇచ్చి కాలయాపన చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని ఆయన అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను షాది ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పిటిసి పద్మ, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి తహశీల్దార్ లక్ష్మీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ కాంత్, నాయకులు రంగాపురం రాంచంద్రారెడ్డి, అక్కి శ్రీనివాస్ గౌడ్, విజయ వర్ధన్ రెడ్డి, కారుపాకుల వెంకట్రాములు, రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, సర్పంచులు మేకల రవికుమార్, గోవిందు నాయుడు, రాజవర్ధన్ రెడ్డి, పాతపల్లి రవీందర్ ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**- పాల్గొన్న జిల్లా రథసారధి పివి శ్యాంసుంద ర్రావు**



రామన్నపేట, జనవరి 12(తీన్మార్ న్యూస్): మండలంలోని వెల్లంకి గ్రామంలో వికసిక్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, బ్యాంకింగ్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని వీటి ద్వారా ప్రజలకు అవసరమైన ఉపయోగకరమైన కేంద్ర పథకాల గురించి ప్రోగ్రాం నోడల్ అధికారి నాగేందర్, ఎస్బిఐ వెల్లంకి వారు వివరించారు. ఈరోజు మోడీ వర్చువల్ ప్రోగ్రాం కూడా ప్రజలు వీక్షించి, తదనంతరం



వ్యవసాయ క్షేత్రం దగ్గర డ్రోన్లు పనిచేసే విధానం గురించి రైతులకు వివరించి దీని సబ్సిడీ గురించి మరియు గ్రామానికి దగ్గరలో ఉన్న పొలంలో దాని రాయల్ రన్ ను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, ఎంపీటీసీ -1 ఎర్రోల్ల లక్ష్మమ్మ, 5వ వార్డు మెంబర్ నకిరేకంటి ఎల్లయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచకొండ కృష్ణ, పిట్టల అశోక్, తాటిపాముల శివకృష్ణ, మాడూరి ప్రభాకర్ రావు, లింగస్వామి, గట్టు బాల్రెడ్డి, కిషోర్ వర్మ, పోషబోయిన అంజయ్య, చిక్క బాబురావు, గంజి శ్రీను, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- ఫౌండేషన్ చైర్మన్ డా: దాస్యం అభినవ్ భాస్కర్**



హనుమకొండ, జనవరి 12(తీన్మార్ న్యూస్): మరుగునపడుతున్న సంక్రాంతి వైభవానికి ప్రాణం పోయాలనే చిన్న ప్రయత్నంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని దర్గా కాజిపేట, సోమిడి, హనుమకొండ చౌరస్తాలోని బ్రహ్మణవాడ, రెడ్డికాలని, పెగడపల్లి డబ్బాలలో దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో కలిపి 300 మంది మహిళలు, యువతులు పాల్గొని ఉత్సాహంగా సంక్రాంతి సంప్రదాయాన్ని మైమరిపించే విధంగా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల వేదికలను ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డా, దాస్యం అభినవ్ భాస్కర్ సందర్శించి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న అడబిడ్డలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకనాడు సంక్రాంతి అంటే పెద్ద పెద్ద ముగ్గులు, గొబ్బెమ్మలు, డు.. డు బసవన్నల సన్నాయి సప్పుళ్ల మధ్య ఘనంగా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకునేదని కానీ నేటి సమాజంలో ఆ సంబరం ఎక్కడో కొరవడిందని కాబట్టి




అట్టి ఉద్దేశ్యంతోనే ఈ ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సంక్రాంతి తరువాత మనకు జనవరి 22న మళ్ళీ దీపావళి పండుగ వస్తుందని అది అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ట రూపంలో జరుగుతుందని కాబట్టి రామయ్యకు ఘన స్వాగతం పలకాలని అభినవ్ భాస్కర్ కోరారు. అనంతరం నక్కలగుట్టలోని ఫౌండేషన్ కార్యలయంలో అన్ని ప్రాంతాల విజేతలుగా నిలిచిన 20 మందికి మొదటి బహుమతిగా ఐదు వేలు, రెండవ బహుమతిగా మూడు వేలు, మూడవ బహుమతిగా రెండు వేలు, ప్రత్యేక బహుమతిగా వెయ్యి రూపాయల నగదు పురస్కారాన్ని, జ్ఞాపికను అందించి వారికి అభినవ్ భాస్కర్ హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న అందరికి ప్రత్యేక కానుకను కూడా అందించారు. ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన లయన్స్ క్లబ్ పద్మజాదేవి బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలు, ఫౌండేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై సుధాకర్ రెడ్డి**





రాజాపేట, జనవరి 12(తీన్మార్ న్యూస్): సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజపేట మండలంలో ప్రత్యేక వాహనం ద్వారా మైక్ లో ప్రజలకు తగు సూచనలు అందజేశారు. పలు కూడళ్ల వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఊరికి వెళ్లే సమయంలో విలువైన వస్తువులు నగలు నగదు పెట్టకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, తలుపులు సెంటర్ లాక్ వేసుకోవాలని, ఇంట్లో మనుషులు ఉన్నట్లుగానే తగు చర్యలు చేపట్టాలని, తప్పని పరిస్థితుల్లో ఇంటికి తాళం వేసి వెళ్లేవారు ఇరుగుపొరుగు వారికి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని, వాకిట్లో ముగ్గులు వేసే సమయంలో ఆభరణాలు ధరిస్తే జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే 100 నెంబర్ కు వెంటనే డయల్ చేయాలని తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట ఏసిపి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి పర్యవేక్షణలో రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి బృందంతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష

**- యాసంగి సీజన్ లో పంటల సాగు ప్రణాళిక**

**- మత్స్య శాఖ, ఎక్సైజ్ శాఖ కార్యక్రమాలపై**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వ్యవసాయ, మత్స్య శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. జిల్లాలో వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, కూరగాయల సాగు చేసేలా రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు. నాబార్డ్ ద్వారా ఆయిల్ తయారీ, వ్యవసాయ సంబంధ సూక్ష్మ, చిన్న పరిశ్రమలు, కోల్డ్ స్టోరేజి యూనిట్ లకు రుణ సదుపాయం కల్పించి యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు,





పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. క్రాప్ బుకింగ్ యాప్ లో వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల నమోదు ఫెర్టిలైజర్ స్టాక్ వెరిఫికేషన్ ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. వ్యవసాయ పంటల తో పాటు పాడి, సేరికల్చర్ పట్ల రైతులను వ్యవసాయ,ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రోత్సహించాలని అన్నారు జిల్లాలో ఏ పంటలు వేస్తే ఎక్కువ ఉత్పత్తి వస్తాయో ఆయా అంశాలపై అధికారులను స్టడీస్ కొరకు పంపించి వ్యవసాయ రంగంలో పెను మార్పులు తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు.
మత్స్య శాఖ ద్వారా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో చేపల మార్కెట్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, రీ సర్క్యూ లేటరీ



అక్వా సిస్టం యూనిట్ లు ఏర్పాటు చేసే చేపల పెంపకం కు ప్రోత్సాహం కల్పించాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, వ్యవసాయ శాఖ ఏడి.లు పాల్గొన్నారు.
ఎక్సైజ్ శాఖ పై సమీక్ష మద్యం అక్రమ రవాణా నిరోధించేందుకు చెక్ పోస్ట్ ల్లో నిఘా పెంచాలని ఎక్సైజ్ అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా అక్రమంగా మద్యం నిల్వ, సరఫరా, అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ఎక్సైజ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు పునరుద్ధరించాలని వినతి



రాజపేట, జనవరి 12(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ని సీఐ కంట్రోలర్ ని శుక్రవారం కలిసి మండలంలోని అన్ని గ్రామాలకు కలిపే విధంగా ముఖ్యంగా రాజాపేట నుండి ఆలేరుకు మినీ బస్సును పారుపల్లి, బొందుగుల, సోమరం, లక్ష్మక్కపల్లి నుండి ఉదయం మూడు ట్రిప్పులు సాయంత్రం మూడు ట్రిప్పులు మధ్యాహ్నం నమిల దూది వెంకటాపురం రాజానగరం మీదుగా ( గుట్ట రాజపేట) రూటు నడిపిస్తున్న మాదిరిగా నడిపించాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ చొరవతో వినతిపత్రంను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఎంపీటీసీ లు ఎర్రోళ్ల స్వరూప బాబు, పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, రైతు విభాగం అధ్యక్షుడు చిమ్మి సత్యనారాయణ, కాంటెస్ట్ ఎంపీటీసీ బస్వరాజ్ గౌడ్, నాయకులు కేదార్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్, తదితరు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హరిచందన**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు 01-11-2024 కంటే ముందు (3) సంవత్సరాలకు డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు సంబంధించి ప్రతి ఎన్నికకు నూతన ఓటర్ జాబితా తయారు చేస్తాం కనుక, ఇంతకు ముందు కూడా ఓటరుగా ఓటు వేసిన వారు కూడా తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు దరఖాస్తులను తహశీల్దార్ ఆఫీస్ లో గానీ, అధికారిక వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించి, ఫిబ్రవరి 24వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉ



న్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. మార్చి 29 వరకు పరిశీలించి ఏప్రిల్ 4వ తేదీ నాడు తుది జాబితా విడుదల చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2024 లో బాగంగా ఓటరుగా నమోదు చేసుకునేవారు 01-01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, బిఎల్ఓ లు పోలింగ్ బూత్ ల్లో అందుబాటులో ఉంటారని, అర్హులైన ఓటర్ లు ఓటర్ జాబితా లో ఓటర్ గా నమోదుకు, మార్పులు, చేర్పులకు నిర్ణీత దరఖాస్తు ఫారం ల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేశామని ఆమె వివరించారు. పార్లమెంట్ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రచార సామాగ్రి, వాహనాలు, మొదలగు వస్తువుల యొక్క రేట్స్ కు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో ఆమోదించడం జరిగిందని ఆమె ప్రకటించారు. ఈ సమావేశంలో శంకర్ నాయక్ (కాంగ్రెస్), గుమ్మల మోహన్ రెడ్డి (కాంగ్రెస్), బక్క పిచ్చయ్య (బిఆర్ఎస్), ఒంటేపాక యాదగిరి (బీఎస్పీ), పోతేపాక లింగస్వామి (బీజేపి), మహమ్మద్ అఫ్మాద్ మాలిక్ (ఎంఐఎం), పి. నర్సిరెడ్డి(సీపీఎం), తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివకానందుని స్పూర్తితో యువత కదాలాలి



రామన్నపేట, జనవరి 12(తీన్మార్ న్యూస్): యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సామజిక కార్యకర్త వేముల సైదులు కోరారు. కక్కిరేణి గ్రామంలో ఎర్రగడ్డ సెంటర్ లో స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా ఆయన పాల్గొని వారు మాట్లాడుతూ మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు బలమే జీవనం బలహీనతే మరణం కెరటం నా ఆదర్శం లేచిపడుతున్నందుకు కాదు పడి లేచినందుకు శక్తి అనేది డబ్బులు లేదు మంచితనంలో పవిత్రతలో ఉంది అని ఎన్నో స్పూర్తి వంతమైన సందేశాలు అందించారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన యాదయ్య, లింగస్వామి, పిండి సైదులు నడిగోటి నరేష్, చింతల నరేందర్, నీల విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

రాజాపేట, జనవరి 12(తీన్మార్ న్యూస్): స్వామి వివేకానందుని జీవితం ప్రపంచ దేశాలకు మానవాళికి ఆదర్శమని పలువురు కొనియాడారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో నేస్తం యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని 162 వ, జయంతి ఉత్సవాలను, యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ నిత్య చైతన్య స్ఫూర్తిదాత ప్రపంచ యువత కలల సాకారానికి స్వామి వివేకానందుడు ప్రేరణ మంత్రం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి పొట్లూరి ప్రణవి, రెండవ బహుమతి కుతాటి మనీషా, చిత్రలేఖనం మొదటి బహుమతి ఇంజ అఖిల, రెండవ బహుమతి దుబ్బాసి హేమంత్, కళాశాల స్థాయి వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి తరిగొప్పుల స్వాతి, రెండవ బహుమతి బుగ్గ భార్గవి లకు బహుమతులు అందజేశారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు నరోత్తం రెడ్డి లతోపాటు ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సోమసాని సురేందర్, బల్ల దామోదర్, బిర్రు సుదర్శన్, బూరుగు



మహేందర్ రెడ్డి, నమిల బాలకృష్ణ,బొద్దుల లావణ్య, నరేష్, విగ్రహ దాతలు, అఖిలపక్ష నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్, నమిల మహేందర్ గౌడ్, నమిల కేదారి, అంకతి భాస్కర్, పుల్లూరి శ్రీనివాసులు, బెడిద వీరేశం, దాచేపల్లి శ్రీనివాసులు, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, తదితరులున్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని భువనగిరి ఖిల్లా వద్ద కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి భాగంగా సంక్రాంతి సంబరాలను తెలంగాణ లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఢాబా లపై కి వెళ్లి పతంగులు ఎగరేసేతప్పుడు జాగ్రత్త గా ఉండాలని వీలైతే కింది నుండి పతంగులు ఎగరావేయాలని అన్నారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భువనగిరి ఖిల్లా పనులు త్వరలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రారంభం అవుతాయని ఖిల్లా పై ఎక్కడానికి రోప్ వే నిర్మాణం జరుగుతుందని అన్నారు. దీనివల్ల యువత కు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ, తెలంగాణ హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి, సెంట్రల్ క్లబ్ ఆఫ్ భువనగిరి



అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి, మాజి అధ్యక్షులు దిడ్డి బాలాజీ, కోశాధికారి గుమ్మల మల్లేశం, నాయకులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు సముదాయ భవనానికి భూమి కేటాయింపు





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా నూతన కోర్టుల భవన సముదాయ నిర్మాణానికి రాయగిరిలోని సర్వే నెంబర్ 742లో 10 ఎకరాల భూమిని కేటాయించినందున, ఇట్టి భూమిని శుభ్రపరచటానికి మరియు సరిహద్దుల నిర్ణయ పరిశీలన నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేసి, శుభ్రత మరియు హద్దుల నిర్ణయ ప్రక్రియ త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. న్యాయమూర్తి సూచనలు రెండు రోజుల్లో పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, భువనగిరి ఆర్డిఓ. అమరేందర్, రోడ్లు మరియు భవనములు శాఖ ఈఈ శంకరయ్య, ఎఈ సైదులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణాభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

**- ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన**

నల్గొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): పట్టణంలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పరిశీలించారు. శుక్రవారం నల్గొండ పట్టణం లో జిల్లా కలెక్టర్ పర్యటించి పట్టణంలో నిర్మించిన ఐటి.టవర్, పట్టణం లో ఏర్పాటు చేసిన జంక్షన్ లు,ప్రతి పాదిత ఫుడ్ బజార్, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, బీట్ మార్కెట్ వద్ద రైతు బజార్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీట్ మార్కెట్ వద్ద ప్రస్తుతం ఉన్న రైతు బజార్ ను సందర్శించి కూరగాయల రైతులతో కలెక్టర్ మాట్లాడారు. మేకల అభినవ్ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం ను సందర్శించారు. ఇండోర్ స్టేడియం లో స్విమ్మింగ్ పూల్ లో చిన్న చిన్న రిపేర్ లు పూర్తి చేయాలని ఆదేశించారు. వివేకానంద జయంతి సందర్భంగా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి తైక్వాండో, బ్యాడ్మింటన్, అవుట్ డోర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

**కౌంటింగ్ సెంటర్ పరిశీలన**

అనంతరం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పల పల్లి లోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ లో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతిపాదిత కౌంటింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు, సూర్యాపేట



జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు నల్గొండ పార్లమెంట్ పరిధిలోని రానున్నట్లు అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ రూం లు, కౌంటింగ్ రూం లు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు, అర్డిఓ. రవి, పంచాయతీ రాజ్ ఎస్ఈ.తిరుపతయ్య, ఈఈ.భూమన్న, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్య నారాయణ, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ.లు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో వివేకానందుని జయంతి వేడుకలు

రాజపేట, జనవరి 12(తీన్మార్ న్యూస్): శ్రీ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు రఘునాథపురం రామాలయం లో వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్లయాదేశ్, సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం వెంకటేశం, పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు భోగ వెంకటయ్య, బింగి రమేష్, చెన్న నర్సింగరావు, కటకం వెంకటేశం, బొద్దుల బింగి బాలరాజు, బింగి నరేందర్ బిజ్జాల ఈశ్వర్, వెంకటేశు, లోక పాండు, బల్ల నరహరి, పెండం సుదర్శన్, బింగి శివకుమార్, బింగిరాజు, బల్ల రాజు,హరీషు, గణేషు, పరమేశ, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ ప్రాంతాల్లో పని హక్కు పై కేంద్ర ప్రభుత్వ దాడిని తిప్పి కొట్టండి

**– వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): ఉపాధి హామీకి ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ఏబిపిఎస్ అనుసంధానాన్ని వెంటనే ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారతంలో పని హక్కు పై కేంద్ర ప్రభుత్వం దాడి చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ఏబిపిఎస్ కి అనుసంధానాన్ని ఉపసంహరించాలని ఏబీపీఎస్ విధించిన కారణంగా ఉపాధి హామీ కింద నమోదైన కోట్లాదిమంది వ్యవసాయ కార్మికుల పని హక్కును నిరాకరించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం వ్యతిరేకిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు వ్యతిరేకంగా దేశమైతే ఆందోళనలకు పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వాలు డేటా బేస్ ను నవీకరించడానికి గడువు 2023 డిసెంబర్ 31తో ముగిసింది కేంద్ర ప్రభుత్వం ఆ తేదీని మరింత పొడిగించలేదు కేంద్ర ప్రభుత్వం మొదట 2023 జనవరి 31ని విధించింది. కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘాల నుండి ప్రతిఘటన వ్యక్తం అయింది అయినప్పటికీ ప్రభుత్వం తన నిర్ణయాలను కొనసాగించింది ఏడాది పొడవునా పొడిగింపులు పొడిగించారు. అయితే కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు ఇప్పటికీ ఏబీపీఎస్ కి అనర్హులుగా ఉన్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం జాబు కార్డులో 34.8శాతం హోల్డర్లు ఇప్పటికీ ఈ చెల్లింపు పద్ధతికి అనర్హులుగా ఉన్నారని తెలిపారు. ఇన్ యాక్టివ్ జాబ్ కార్డు హోల్డర్లను అనర్హులుగా కేంద్ర ప్రభుత్వం పరిగణిస్తుందని వివిధ మీడియా వేదిక నివేదికలు సూచిస్తున్నాయి ఉపాధి హామీ కింద నమోదైన 25.25 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు కేవలం 14.35 కోట్ల మంది క్రియాశీల వ్యవసాయ కార్మికులుగా ప్రభుత్వం ప్రకటించడం పార్లమెంటు ఆమోదించిన ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన కార్మికుల హక్కులను విరుద్ధం క్రియాశీల కార్మికుల్లో 12.7% మంది ఏపీపిఎస్ కి , అనార్హులుగా ఉన్నారని తెలియజేశారు. ఉపాధి హామీ ప్రాథమిక స్వభావానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ అమలు చేసిన ఏబీపీఎస్ ని 100% సాధించాలని రాష్ట్రాలు ఒత్తిడి చేస్తున్నాయి ఆధార్ చెల్లింపులకు అర్హత లేని కోట్లాది జాబు కార్డులను ఆరేడు కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు వివిధ రాష్ట్రాలు తొలగించాలని క్షేత్రస్థాయి నివేదికలు వెల్లడిస్తున్నాయి జీవనోపాధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కోసం పోరాటాల ఫలితంగా యూపీఏ వన్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఉపాధి హామీ ప్రాథమిక స్వభావానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ గ్రామీణ ప్రాజానికానికి చెందిన అత్యంత పేద అన్నగారిన వర్గాలు మనుగడ సాగించేందుకు సహాయపడింది అదే సమయంలో వ్యవసాయ కార్మికులు గ్రామీణ కార్మికుల సాధారణ వేతనాలు క్షమించకుండా నిర్వహించబడ్డాయి చాలా ప్రాంతాలలో స్థిరంగా ఉన్నాయి నగదు పరంగా పెరుగుదల ఉంది అని పేర్కొన్నారు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీని పేదలకు దూరం చేసే ప్రయత్నంలో భాగంగా అధికారంలోకి వచ్చిన నాటునుండి నేటి వరకు బడ్జెట్లో కోత విధించడం కొత్త కొత్త నిబంధనలు తీసుకురావడం ఫలితంగా గ్రామీణ పేదలకు ఈ చట్టం దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టరక్షణ కోసం వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో ఉపాధ్యాయుని చట్ట రక్షణ కోసం వివిధ ప్రజా సంఘాలు పేదల్లో పనిచేస్తున్న కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యతలను ఉద్యమాలను తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీలా జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్స్, కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు, చింతపల్లిలూర్దు మారయ్య, మన్నెం బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## సింగనబోయిన మల్లేశంకి జన్మదిన శుభాకాంక్షలు




**– ట్రస్మ జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డి**

భువనగిరి టౌన్, జనవరి 12(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, గీతాంజలి, శ్రీ గాయత్రి, రాఘవేంద్ర ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్, ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర నాయకులు సింగన బోయిన మల్లేశం జన్మదిన సందర్భంగా వారి కార్యాలానికి వెళ్లి పూలమాలవేసి, శాలువాక సత్కరించి, కేక్ కట్ చేసి ట్రస్మ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరెస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ప్రముఖ విద్య వేత్త డి.సత్యనారాయణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యావత్ ప్రపంచానికి మార్గదర్శకం

**– భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**– హాజరైన జిల్లా కలెక్టర్ కె.హనుమంతు కొడింబా**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): స్వామి వివేకానంద జీవన విధానం, బోధనలు యావత్ ప్రపంచానికి మార్గదర్శకమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు స్వామి వివేకానంద జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తో కలిసి పూలమాలలు వేసి నమస్సుమాంజలి అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవన విధానం, ఆయన బోధనలు యావత్ ప్రపంచానికే మార్గదర్శమని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.





జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే మాట్లాడుతూ స్వామి వివేకానంద మాటలు రాబోయే తరాలకు అత్యంత స్ఫూర్తినిచ్చే సూక్తులని, గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని, అలుపెరుగని ప్రయత్నాలతోనే గెలుపును నిర్దేశించుకోవచ్చునని అన్న అయన మాటలు ఎప్పటికీ అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్.వెంకట్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్థానిక ఎంపీపీ నరాల నిర్మల, పర్వతారోహకురాలు అన్విత రెడ్డి, జిల్లా అధికారులు, యువతి యువకులు, ఎన్సీసీ క్యాడెట్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

భువనగిరి టౌన్, జనవరి 12(తీన్మార్ న్యూస్): పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సంక్రాంతి పండుగ సంభరాలు అంబరన్నటాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయబద్దంగా మొదట భోగిమంటల తో కార్యకమం ప్రారంభించి రంగోలి పోటీలు, గొబ్బెమ్మలు, పొంగళి వండుకోవడం, హరిదాసు కీర్తనలు, విద్యార్థుల ఆటపాటలు నృత్యం వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇలాంటి వేడుకలు పాఠశాలలో జరపడం వలన మన దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల భావితరాలకు మక్కువ ఏర్పడి, అవి అంతరించి పోకుండా ఉంటాయని పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




# పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 12(తీన్మార్ న్యూస్): పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు అయన కాన్ఫరెన్స్ హాల్లో (డి.ఎం.ఎఫ్.టి.) జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ పనులు , చౌటుప్పల్ క్లస్టర్ రూర్బన్ పనులకు సంబంధించిన ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రోడ్లు, విద్య, వైద్యం, విద్యుత్ తదితర పూర్తికాని అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు ఏ దశలలో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ 747 పనులకు సంబంధించి 410 పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు పూర్తి కావలసి ఉందని, అలాగే రూర్బన్ సంబంధించి 11 పనులు పూర్తి కావలసి ఉన్నాయని, పనులను సకాలంలో పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలని ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా నీటిపారుదల అధికారి నరసింహ, నీటిపారుదల శాఖ డిఈ. ఖుర్షిద్, విద్యుత్ శాఖ డిఈ . మల్లికార్జున్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మానవతకే మచ్చ.. అక్రమ రవాణా

ఖమ్మం : మానవ అక్రమ రవాణా అనేది మానవతకు మాయని మచ్చలా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ తెలిపారు. స్కోప్ ఆర్డీ మై చాయిస్ ఫౌండేషన్, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యాన ఖమ్మంలోని రిక్కాబజార్ ఉన్నత పాఠశాలలో సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. నానాటికీ బాలలు, మహిళలపై దాడులు, వివక్ష పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాలికలను అత్యంత సురక్షితంగా ఉంచడమేకాక మహిళలు ధైర్యంగా, అప్రమత్తంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాశాఖపరంగా బాలికల భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్జీఓ డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడగా, భారతీరాణి, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేశ్, శ్రీదేవి, నాగమణితో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఖమ్మంలోని గిరిజన కళాశాల బాలుర 'బీ' వసతిగృహం ఆవరణలో నిర్మిస్తున్న వంటషెడ్ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులను పనులను అడ్డుకున్నారు. బేస్మెంట్లో మట్టి పోసి, వెంటనే కంకర పోస్తున్నారని.. నీళ్లు పెట్టకపోతే ఎలుకలు, పందికొక్కులు తొడే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఏళ్లుగా షెడ్ లేక ఇబ్బంది పడగా ఇప్పుడు రూ.7లక్షలతో నిర్మిస్తుండగా నాణ్యత పాటించకపోవడం సరికాదన్నారు. ఈమేరకు పనులను అడ్డుకున్న విద్యార్థులు విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఫోన్లో సమాచారం ఇచ్చారు. వారువివరాలు సేకరించారు. ఈ అంశంపై




అధికారులను వివరణ కోరగా నిబంధనల ప్రకారం షెడ్డు నిర్మించాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు తెలిపారు.

మండలంలోని మంచుకొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయయ్యాయి. రఘునాథపాలెం సీఐ శ్రీధర్ కథనం ప్రకారం.. ఏన్కూరు మండలం జన్నారానికి చెందిన రేగళ్ల వెంకటయ్య, నర్సింహారావు పండితాపురం సంతలో మేకల కొనుగోలుకు రాగా, మంచుకొండలో మేకలు ఉన్నాయని చెప్పడంతో ఇక్కడకు వచ్చి, రోడ్డు పక్కన ద్విచక్రవాహనం నిలిపి మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో ట్రాలీని వేగంగా నడుపుకుంటూ వచ్చిన డ్రైవర్ వీరిని ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయాడు. స్థానికులు వెంబడించినా ట్రాలీ ఆచూకీ లభించకపోవడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# బడికి విద్యుత్ భారం

మెదక్: తమ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు ఉపయోగపడే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు హామీలిచ్చారు. అలాగే గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. అయితే పేద పిల్లలు చదివే సర్కార్ బడులకు కూడా ఉచిత విద్యుత్ అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు. కార్పొరేట్కు దీటుగా సర్కారీ బడుల్లో చదువు అందించాలంటే డిజటలైజేషన్ అవసరం.. దానికి విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తే మరింత వేగంగా ప్రభుత్వ లక్ష్యానికి చేరవయ్యే అవకాశం ఉంటుంది. మెదక్ జిల్లాలో మొత్తం 897 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటి పరిధిలో 84 వేలకు పైగా చిన్నారులు చదువుకుంటున్నారు. అన్ని పాఠశాలకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే పాఠశాలకు ఏడాదికి ఒకమారు విడుదలయ్యే నిర్వహణ బిల్లుల నుంచి సగం విద్యుత్ బిల్లులు చెల్లించేందుకే సరిపోతోంది. ఇతర ఖర్చులకు డబ్బులు సరిపడని పరిస్థి తి నెలకొందని ఉపాధ్యాయులు వాపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ ప్రభుత్వమైనా పాఠశాలలకు ఉచిత విద్యుత్తు అందిస్తే కొంత ఊరట ఉంటుందని తద్వారా విద్యార్థులకు ఉపయోగపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో బోరుబావులు, ఫ్యాన్లు, కంప్యూటర్లతో పాటు ఇతర అవసరాలకు విద్యుత్ను వినియోగిస్తున్నారు. గతేడాది మన ఊరు మనబడి పథకంలో భాగంగా జిల్లాలో మొదటి విడతలో మూడు వందల పైగా స్కూళ్లను ఎంపిక చేశారు. వాటిలో కొన్ని పాఠశాలల నిర్మాణాలు పూర్తికావడం, మరికొన్ని మరమ్మతులు పూర్తయిన బడులకు విద్యాశాఖ కంప్యూటర్లు, స్కానర్లు, డిజిటల్ బోర్డుల పంపిణీ చేసింది. ఇప్పటి వరకు జిల్లాలో 120 పాఠశాలలకు ఆయా పరికరాలను పంపిణీ చేశారు. వాటిలో బ్లాక్ బోర్డులకు బదులు డిజిటలేజేషన్ బోర్డులను అందించారు. వాటిపై రాయడంతో పాటు పాఠాలు కూడా వినేందుకు వీలు ఉంటుంది. ఇలాంటి వాటికి తప్పని సరిగా విద్యుత్ అవసరం ఉంటుంది.

# ఆలయాల సమస్యలపై సుదీర్ఘ చర్చ



జోగుళాంబ శక్తిపీఠం: అలంపూర్ జోగుళాంబ ఆలయాల పాలక మండలి సమావేశం ఈఓ పురేందర్కుమార్ నేతృత్వంలో గురువారం చైర్మన్ చిన్నకృష్ణయ్య అధ్యక్షతన వాడీవేడిగా సాగింది. సుమారు గంట పాటు ప్రశ్నోత్తరాలు, ఒకరి తప్పులు మరొకరు ఎత్తి చూపారు. ఇదిలా ఉండగా ఆదివారం 'అయ్యో..దేవుడా!' శీర్షికన సాక్షి దినపత్రికలో వైకుంఠ ఏకాదశి రోజు యోగనారసింహ స్వామి ఆలయం మూసివేశారనే అంశంపై కథనం రావడంపై ప్రధానంగా చర్చకు దారి తీసింది. దీనిపై ధర్మకర్త అంపయ్య యోగ నారసింహ స్వామి ఆలయం మన పరి?ధిలోకే వస్తుందా? అని ఈవో ప్రశ్నించగా అవునని సమాధానం చెప్పారు. మరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఎందుకు చేయలేదని ప్రశ్నించగా.. ఇక్కడ మొదటి నుంచి చేయడం లేదని మీరు తీర్మానం చేస్తే ఘనంగా నిర్వహిద్దామని సమాధానం ఇచ్చారు. అర్చకుడు దేవళ్ల పృథ్వినాథ్ శర్మ మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి రోజు స్వామి వారి దివ్యమంగళవిగ్రహం బాగా కనిపించాలని చందనంతో అలంకరించామని, విగ్రహంపై వస్త్రాన్ని కప్పినట్లు తెలిపారు. దేవుడికి పూల అలంకరణ, మామిడి తోరణాలు ఎందుకు కట్టలేదని ప్రశ్నించగా? ఆ బాధ్యత తనది కాదని అయినా మీరు ఏ ఒక్క సారైన ఆలయానికి వచ్చారా అని కమిటీ సభ్యులని ప్రశ్నించారు. ఇటీవల ఓ టీవీ చానెల్ వారు నిర్వహించిన కోటి దీపోత్సవంలో జోగుళాంబ దేవి విగ్రహాన్ని ఇతర ఆభరణాలను తీసుకెళ్లారని, ఎవరిని అడిగి తీసుకెళ్లారని, అవి తిరిగి వచ్చాయా లేదా అని నిలదీశారు. ఈవో సమాధానం ఇస్తూ దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో తీసుకెళ్లామని, తీసుకెళ్లిన విగ్రహం జోగుళాంబ సేవా సమితి వారిదని తెలిపారు. ధర్మకర్త వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగులు రిజిస్టర్లో ప్రతి రోజు సంతకాలు చేయడం లేదన్నారు. మరో ధర్మకర్త మాట్లాడుతూ తాను ఇటీవల ఓ ప్రేమవివాహానికిధాలయంలో అనుమతి ఇవ్వాలని ఆదేశిస్తే పట్టించుకోలేదన్నారు. ప్రేమవివాహాలను అనేక నిబంధనలు ఉంటాయని అలాంటి వాటిని అనుమతించమని ఈవో చెప్పారు. సమావేశం మధ్యలో ఓ ధర్మకర్త భర్త మాట్లాడబోగా పాలక మండలి ఎక్స్ అఫీషియో మెంబర్ కల్పించుకుని మీరు ధర్మకర్త కాదని, సమావేశానికి రావడమే తప్పని చెప్పడంతో ఆయన బయటకు వెల్లి పోయారు.

# ధాన్యం ఎటుపోతోంది?



నల్లగొండ: ప్రభుత్వం సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యంతో రైస్ మిల్లర్లు దందా సాగిస్తున్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) కింద ప్రభుత్వం రైస్ మిల్లులకు అప్పగిస్తోంది. మిల్లర్లు ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. అయితే, మిల్లర్లు సకాలంలో సీఎంఆర్ ఇవ్వకుండా ధాన్యాన్ని ఏం చేస్తున్నారన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు ధాన్యం పరిమాణం మేరకు 45 రోజుల నుంచి గరిష్టంగా 90 రోజుల్లో సీఎంఆర్గా మార్చి ఎఫ్సీఐకి అప్ప గించాల్సి ఉన్నా ఉమ్మడి జిల్లాలో మిల్లర్లు కాలం వెల్లబుచ్చుతున్నారు. కొన్ని మిల్లులకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. ఈ వానాకాలం సీజన్దే కాదు గత ఏడాది యాసంగి, వానాకాలం సీజన్ల సీఎంఆర్ కూడా ఇంకా పెండింగ్లో ఉందంటే అటు మిల్లర్లు, ఇటు జిల్లా యంత్రాంగం పనితీరు ఎలా ఉందో అర్థమవుతోంది. మిల్లులకు ఇస్తున్న ధాన్యానికి అనుగుణంగా మిలర్లు సీఎంఆర్ కింద బియ్యం అప్పగించాలి. కానీ ఆ మేరకు సకాలంలో బియ్యాన్ని మిల్లర్లు ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ఇచ్చిన క్వింటాల్ ధాన్యాన్ని మరపట్టి 67 కిలోలు (బాయిల్డ్ రైస్ అయితే 68 కిలోలు) బియ్యాన్ని అప్పగించాలి. కానీ, ఉమ్మడి జిల్లాలో ఏడాది దాటిపోయినా గతేడాదికి సంబంధించిన రెండు సీజన్ల సీఎంఆర్ కొన్ని మిల్లులు ఇవ్వలేదు. ప్రభుత్వం ఇచ్చే ధాన్యంలో సన్న ధాన్యాన్ని మర పట్టి బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే సీఎంఆర్ ఇవ్వడంలో జాప్యం జరుగుతోందన్న విమర్శలున్నాయి.

పైగా ప్రభుత్వం ఇచ్చిన, మిల్లుల్లో ఉన్న ధాన్యానికి మధ్య భారీ తేడా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఒక సీజన్లో సీఎంఆర్ బియ్యం కోసం మరో సీజన్లో ఇచ్చిన ధాన్యాన్ని వినియోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు జిల్లాలో రేషన్ బియ్యం రోజుకు చాలా చోట్ల పట్టుపడుతోంది. పట్టుబడని బియ్యం భారీ మొత్తంలో చాలా మిల్లులకు చేరుతోందని, తక్కువ ధరకు వచ్చే దానినే కొన్ని మిల్లులు తరువాత సీజన్లో సీఎంఆర్ కింద పెడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

# మూడో రౌండ్‌లో అలవోక విజయం.. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సుమిత్

భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ కొత్త ఏడాదిలో అదరగొట్టాడు. ప్రతిష్ఠాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. శుక్రవారం జరిగిన క్వాలిఫయింగ్ మూడో రౌండ్‌లో స్లొవేకియాకు చెందిన అలెక్స్ మొల్కాన్‌పై నగాల్ అలవోకగా గెలుపొందాడు. వరుస సెట్లలో జోరు కొనసాగించిన నగాల్ 6-4, 6-4తో అలెక్స్‌ను మట్టికరిపించాడు. దాంతో, ఆస్ట్రేలియా ఓపెన్ బెర్తు దక్కించుకున్నాడు. తొలి రౌండ్‌లో నగాల్ వరల్డ్ 31 ర్యాంకర్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను ఢీకొట్టనున్నాడు. 2021 తర్వాత సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాడికి ఇది రెండో మెయిన్ డ్రా.

మెగా టోర్నీల్లో నగాల్‌కు మంచి రికార్డు ఉంది. 2021 యూఎస్ ఓపెన్ ఓపెనింగ్ రౌండ్‌లో అతడు లిథ్వేనియాకు చెందిన రికార్డస్ బెరంకిస్‌ను చిత్తు చేశాడు. అంతేకాదు ఆ తర్వాతి పోరులో మాజీ వరల్డ్ నంబర్ 1 రోజర్ ఫెదరర్ కు నగల్ చుక్కలు చూపించాడు.



ఇట్టే ముగుస్తుందనుకున్న మ్యాచ్‌ను ఏకంగా నాలుగు సెట్ల వరకూ తీసుకెళ్లి ఔరా అనిపించాడు. అయితే ఫెదరర్ ధాటికి నిలవలేక 6-4,1-6,2-6,4-6తో ఓటమి పాలయ్యాడు.

# ప్రపంచకప్ ట్రోఫీలపై మమకారం.. పచ్చబొట్టు వేయించుకున్న ఆస్ట్రేలియా స్పిన్నర్



భారత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడం జంపా మరోసారి వార్తల్లో నిలిచాడు.

మెగా టోర్నీలో ఆసీస్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన జంపా.. వరల్డ్ కప్ ట్రోఫీలను పచ్చబొట్టు గా వేయించుకున్నాడు.

వన్డే వరల్డ్ కప్‌తో పాటు టీ20 ప్రపంచ కప్ ట్రోఫీలు జంపా తన తొడపై టాటూగా వేయించుకున్నాడు. ఆస్ట్రేలియా క్రికెట్‌తో తన జర్నీని ఈ లెగ్ స్పిన్నర్ ఇలా ప్రదర్శించాడు. జంపా టాటూ ఫొటో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన అభిమానులు మిచెల్ మార్ష్ వరల్డ్ కప్ ట్రోఫీపై కాళ్లు పెట్టి అగౌరపరిస్తే.. నువ్వైనా అభిమానం చాటుకున్నావు అంటూ కామెంట్లు పెడుతున్నారు.

మూడేండ్ల క్రితం దుబాయ్‌లో జరిగిన పొట్టి ప్రపంచ కప్‌లో జంపా ఇరగదీశాడు. 13 వికెట్లతో ఆసీస్ విజయాల్లో భాగమైన ఈ లెగ్ స్పిన్నర్ ఈమధ్యే ముగిసిన వన్డే ప్రపంచ కప్‌లోనూ అద్భుతంగా రాణించాడు. 9 మ్యాచుల్లో 23 వికెట్లతో ఆసీస్ జట్టు విజయాల్లో భాగమయ్యాడు.దాంతో, వరుసగా రెండు ఓటములతో డీలా పడిన ఆసీస్ అనూహ్యంగా పుంజుకొని ఫైనల్‌కు చేరింది. ఐసీసీ ఫైనల్స్‌లో తిరుగులేని కంగారూ జట్టు టీమిండియాను చిత్తుగా ఓడించి ఆరోసారి ట్రోఫీని ఒడిసిపట్టుకుంది. నిరుడు జూన్‌లో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ గదను తన్నుకుపోయిన కమిన్స్ సేన.. ఈసారి వరల్డ్ కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయి భారత అభిమానుల గుండెల్ని పిండేసింది.

# హెలిక్యాప్టర్‌లో సిడ్నీ స్టేడియానికి

సుదీర్ఘ ఫార్మాట్‌తో పాటు వన్డేలకు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ ఇక టీ20 లీగ్‌లో మెరవనున్నాడు.

అది కూడా సొంత గడ్డపై జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్ లో ఈ స్టార్ బ్యాటర్ ఆడనున్నాడు. బీబీఎల్‌లో తొలి మ్యాచ్ కోసం ఈ డాషింగ్ బ్యాటర్ ఓ రేంజ్‌లో వెళ్లాడు. అచ్చం హాలీవుడ్ హీరో మాదిరిగా హెలిక్యాప్టర్ లో వచ్చిన వార్నర్ సిడ్నీ మైదానంలో దిగాడు. ఆ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. జనవరి 12 శుక్రవారం సాయంత్రం సిడ్నీ సిక్సర్స్‌తో వార్నర్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఉదయాన్నే హంటర్ హ్యాలీ ప్రాంతంలో వార్నర్ సోదరుడి పెండ్లికి హాజరైన వార్నర్.. అక్కడి నుంచి 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు ప్రైవేట్ హెలిక్యాప్టర్‌లో సిడ్నీకి బయలుదేరాడు. ఔట్‌ఫీల్డ్‌లో హెలిక్యాప్టర్ ల్యాండ్ కాగానే దిగి గబగబా బ్యాటింగ్ ప్రాక్టీస్‌కు సిద్ధమయ్యాడు. స్టీవ్ స్మిత్ నేతృత్వం వహిస్తున్న సిడ్నీ సిక్సర్స్‌తో వార్నర్ తొలి మ్యాచ్ ఆడనున్నాడు. అయితే.. లీగ్ దశలో తేలిపోయిన సిడ్నీ థడర్స్ జట్టు చివరి మూడు మ్యాచుల్లో గెలిస్తేనే ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఈ మూడు



మ్యాచ్‌ల అనంతరం ఇంటర్నేషనల్ టీ20 లీగ్ కోసం వార్నర్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వెళ్లనున్నాడు. అక్కడ డేవిడ్ భాయ్ దుబాయ్ క్యాపిటల్స్ జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు. రెండు ఫార్మాట్ల నుంచి తప్పుకున్న వార్నర్ స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగే టీ20 సిరీస్‌లో ఆడే చాన్స్ ఉ ంది. ఫిబ్రవరి 9 నుంచి 13 వరకూ పొట్టి సిరీస్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా అతడి పేరును పరిశీలిస్తున్నట్టు సమాచారం.

# హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం.. కేవలం 35 బంతుల్లోనే..!



సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మూడు రోజుల్లోనే మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌తో నిన్న (జనవరి 11) జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 35 బంతుల్లోనే 4 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 85 పరుగులు చేశాడు. క్లాసెన్ ఊచకోత దెబ్బకు డర్బన్ సూపర్ జెయింట్స్ 11 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్‌టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టా?నికి 207 పరుగులు చేసింది. ర్యాన్ రికెల్టన్ (51 బంతుల్లో 87బీ 6 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో రెచ్చిపోగా.. కెప్టెన్ పోలార్డ్ (14 బంతుల్లో 31 నాటౌట్‌బీ 4 ఫోర్లు, సిక్స్), లివింగ్‌స్టోన్ (20 బంతుల్లో 25బీ 3 సిక్సర్లు), వాన్‌డర్ డస్సెన్ (20 బంతుల్లో 24బీ ఫోర్, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. డర్బన్ బౌలర్లలో కీమో పాల్ 2, కెప్టెన్ కేశవ్ మహారాజ్, ప్రిటోరియస్, రిచర్డ్ గ్లీసన్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం? లక్ష్య ఛేదనలో వరుణుడు అడ్డుతగలడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన డర్బన్‌ను విజేతగా ప్రకటించారు. 16.3 ఓవర్లు ముగిసే సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 166 పరుగులు చేయాల్సి ఉండగా.. డర్బన్ 177 పరుగులు (6 వికెట్ల నష్టానికి) చేసి 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. డర్బన్ ఇన్నింగ్స్‌లో క్లాసెన్‌తో పాటు మాథ్యూ బ్రీట్జ్కీ (39) రాణించాడు. కేప్‌టౌన్ బౌలర్లలో రబాడ 2, హెండ్రిక్స్, సామ్ కర్రన్, ఓలీ స్టోన్, లివింగ్‌స్టోన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో డర్బన్ SA20 2024 ఎడిషన్‌లో బోణీ కొట్టింది. ఈ సీజన్‌లో నిన్న జరగాల్సిన తొలి మ్యాచ్ వర్షం కారణంగా టాస్ కూడా పడకుండానే రద్దైంది.

# విశాఖలో భారత్, ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్.. టికెట్ల విక్రయం అప్పుడే.. వారికి మాత్రం ఫ్రీ ఎంట్రీ

మరో అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వదానికి సిద్ధమైంది విశాఖపట్నం. నాలుగేళ్ల తర్వాత విశాఖ లోని వి డీ సీ ఏ – వైఎస్సార్ ఏ సీ ఏ ఇంటర్నేషనల్ స్టేడియం లో అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మ్యాచ్ వివరాలను వెల్లడించింది.

ఈ సారి ప్రత్యేకంగా రోజుకు2000 మంది విద్యార్థులకు ఫ్రీ ఎంట్రీ ఉ ంటుందని ఈ సందర్భంగా ప్రకటించింది ఏసీఏ. విశాఖపట్నం, మధురవాడ లోని వి డీ సీ ఏ – వైఎస్సార్ ఏ సీ ఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు భారత్, ఇంగ్లండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ నేపథ్యంలో ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ ఏర్పాట్లకు సిద్ధం అయింది. ఇందుకోసం ఏర్పాటు చేసిన మ్యాచ్ నిర్వాహక కమిటీ స్టేడియంలో సమావేశమైంది. నిర్వాహక కమిటీ చైర్మన్, కలెక్టర్ ఎ.మల్లికార్జున దీనికి సంబంధించి వివరాలను వెల్లడిస్తూ మ్యాచ్ వీక్షించేందుకు వచ్చే దేశ, విదేశీ అభిమానులకు చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మూడంచెల పటిష్ట భద్రతతో పాటు తాగునీరు, మెడికల్ సదుపాయాలు, తగినన్ని స్టాల్స్ ఏర్పాటు చేస్తామని, ఉల్లాసభరిత వాతావరణంలో మ్యాచ్ చూసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# పొట్టి ఫార్మాట్‌లో 'సెంచరీ'.. తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన హిట్‌మ్యాన్

భారత కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చీ రాగానే పొట్టి క్రికెట్ లో అరుదైన ఫీట్ సాధించాడు. పురుషుల టీ20ల్లో అత్యధికంగా 100 విజయాల్లో భాగమైన క్రికెటర్‌గా హిట్‌మ్యాన్ చరిత్ర సృష్టించాడు.

స్వదేశంలో అఫ్గనిస్థాన్ తో జరిగిన తొలి టీ20లో టీమిండియా ఘన విజయం సాధించింది. దాంతో, రోహిత్ విజయాల సెంచరీ కొట్టేశాడు. టీ20ల్లో ఎక్కువ విజయాల్లో భాగమైంది ఎవరో తెలుసా..? ఇంగ్లండ్ బ్యాటర్ డానీ వ్యాట్. ఆమె 111 విక్టరీలతో టాప్‌లో ఉంది. ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హేలీ, ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీ లు 100 విజయాలతో సంయుక్తంగా రెండో స్థానంలో కొనసాగుతున్నారు. పురుషుల క్రికెట్‌లో అత్యధిక విజయాల్లో భాగమైన క్రికెటర్ల జాబితాలో వాళ్లలో పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ రెండో స్థానంలో నిలిచాడు. టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 73, ఇక అఫ్గనిస్థాన్ మాజీ సారథి మహ్మద్ నబీ 70 విజయాలతో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. ఇక పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ హాఫీజ్ 70 విజయాలతో ఐదో స్థానం దక్కించుకున్నాడు.

పొట్టి ప్రపంచ కప్ సన్నాహకాల్లో ఉన్న టీమిండియా అఫ్గనిస్థాన్‌తో



సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా మొహాలీలో జరిగిన తొలి టీ20లో భారత్ 6 వికెట్ల తేడాతో ఇబ్రహీం జర్దాన్ సేనను చిత్తు చేసింది. అఫ్గన్ నిర్దేశించిన 159 పరుగుల ఛేదనలో యువ కెరటాలు శివం దూబే(60 నాటౌట్), జితేశ్ శర్మ(31)లు దంచికొట్టడంతో 17.3 ఓవర్లలో గెలుపొందింది. దాంతో, సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# రోహిత్ డకౌట్.. గిల్‌పై ఆగ్రహం

మొహాలీ: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో.. రోహిత్ శర్మ రనౌటయ్యాడు. దాదాపు 14 నెలల గ్యాప్ తర్వాత మళ్లీ టీ20 ఫార్మాట్ ఆడుతున్న అతను తొలి మ్యాచ్‌లోనే డకౌటయ్యాడు.

టీ20 వరల్డ్‌కప్ జరగనున్న నేపథ్యంలో అతను ఈ ఫార్మాట్‌పై మళ్లీ ఫోకస్ పెట్టాడు. అయితే ఆఫ్ఘన్‌తో మ్యాచ్‌లో అనూహ్యంగా రనౌటయ్యాడు. తొలి ఓవర్ రెండో బంతికే అతను నిష్క్రమించాడు. ఫజల్లాక్ ఫారూకీ వేసిన ఆ ఓవర్‌లో.. మిడాఫ్ వైపు భారీ షాట్ కొట్టి పరుగు తీయబోయాడు. అయితే నాన్ స్ట్రయికర్ శుభమన్ గిల్ మాత్రం ఒక్క అంగుళం కూడా ముందుకు జరగలేదు. రోహిత్ మాత్రం నాన్ స్ట్రయికర్ వైపు పూర్తిగా వచ్చేశాడు. ఆఫ్ఘన్ ఫీల్డర్ చాలా చాకచక్యంగా తన చేతుల్లోని బంతిని స్ట్రయికర్ ఎండ్‌కు విసిరాడు. దీంతో రోహిత్ రనౌటయ్యాడు. ఆ సమయంలో కెప్టెన్ రోహిత్ ఆగ్రహానికి గురయ్యాడు.



గిల్ వైపు చూస్తూ ఆవేశంతో ఏదో తిట్టాడు. డగౌట్ వైపు వెళ్తూ గిల్‌కు సంకేతం చేశాడు. సింగిల్ తీసుకోవడానికి గిల్ రెఢీగా లేకున్నా రోహిత్ మాత్రం నాన్ స్ట్రయికర్ దిశగా పరుగు తీశాడు.


# షాహీన్ అఫ్రిదికి చుక్కలు చూపించిన కివీస్ ఓపెనర్

పాకిస్తాన్ స్టార్ పేసర్, ఆ జట్టు కొత్త కెప్టెన్ షాహీన్ అఫ్రిదికి న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ చుక్కలు చూపించాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆక్లాండ్ వేదికగా ఇవాళ (జనవరి 12) జరుగుతున్న మ్యాచ్‌లో అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో అలెన్ ఏకంగా 24 పరుగులు పిండుకున్నాడు. ఈ ఓవర్ తొలి బంతిని సిక్సర్‌గా మలిచిన అలెన్.. ఆతర్వాత హ్యాట్రిక్ బౌండరీలు, ఆ వెంటనే సిక్సర్ బాదాడు. ఆఖరి బంతి డాట్ బాల్ అయ్యింది. ఆమిర్ జమాల్ వేసిన ఆ మరుసటి ఓవర్‌లో రెండో బంతిని సైతం సిక్సర్‌గా మలిచిన అలెన్.. ఈ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టిస్తాడని అంతా అనుకున్నారు. అయితే ఆ తర్వాతి ఓవర్‌లో మరో అఫ్రిది (అబ్బాస్ అఫ్రిది) అలెన్ (15 బంతుల్లో 34బీ 3 ఫోర్లు, 3 సిక్సర్లు) జోరుకు అడ్డుకట్ట వేసి అతన్ని పెవిలియన్‌కు పంపాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేస్తున్న కివీస్.. 11.2 ఓవర్లు ముగిసే సమయాని?కి 2 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. అలెన్, డెవాన్ కాన్వే (0) ఔట్ కాగా.. కేన్ విలియమ్సన్ (57), డారిల్ మిచెల్ (31) క్రీజ్‌లో ఉ



న్నారు. అబ్బాస్ అఫ్రిది బౌలింగ్‌లో వరుసగా రెండు బౌండరీలు బాది విలియమ్సన్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అబ్బాస్ అఫ్రిది, షాహీన్ అఫ్రిదిలకు తలో వికెట్ దక్కింది. కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ 417 రోజుల తర్వాత అంతర్జాతీయ టీ20ల బరిలోకి దిగి హాఫ్ సెంచరీ సాధించడం విశేషం?.

# స్టార్ రైడర్‌కు గాయం.. ఫిబ్రవరిలో మోకాలి సర్జరీ




ప్రో కబడ్డీ లీగ్‌లో దబాంగ్ ఢిల్లీ కి పెద్ద షాక్. ఆ జట్టు కెప్టెన్, స్టార్ రైడర్ నవీన్ కుమార్ అనూహ్యంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. పదో సీజన్‌లో మోకాలికి గాయంతో బాధపడిన నవీన్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఫిబ్రవరిలో ఈ స్టార్ రైడర్ కుడి మోకాలికి సర్జరీ చేయించుకోనున్నాడు. అతడు కోలుకునేందుకు దాదాపు ఆరు నెలలు పట్టనుంది. దూకుడుకు మారుపేరైన నవీన్ ఎక్స్‌ప్రెస్ పీకేఎల్ చరిత్రలో అరుదైన రికార్డు నెలకొల్పాడు. వేగంగా 1,000 పాయింట్లు సాధించిన తొలి రైడర్‌గా చరిత్ర సృష్టించాడు. 'నవీన్ గొప్ప నాయకుడు. గత కొన్ని సీజన్లలో దబాంగ్ ఢిల్లీ విజయాల్లో అతడు కీలక పాత్ర పోషిస్తున్నాడు. అతడు గాయపడడం మా జట్టుకు పెద్ద షాక్. ఈ కష్ట సమయంలో మేమంతా అతడి వెన్నంటే ఉంటాం. సర్జరీ అనంతరం రిహాబిలిటేషన్‌లో నవీన్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని దబాంగ్ ఢిల్లీ సీఈఓ దుర్గానాథ్ వాగ్లే తెలిపాడు. జైపూర్ పింక్ పాంథర్స్ మ్యాచ్‌లో గాయపడిన నవీన్ పదో సీజన్ ఆరంభంలో దుమ్మురేపిన నవీన్.. డిసెంబర్ 27న జైపూర్ పింక్ ఫాంథర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడ్డాడు. నొప్పితో విలవిలలాడిన అతడిని స్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. స్కానింగ్ పరీక్షల అనంతరం అతడి మోకాలిలో లిగమెంట్ దెబ్బతిన్నట్టు వైద్యులు గుర్తించారు. దాంతో, అతడు ఫిబ్రవరిలో మోకాలి సర్జరీ చేయించుకోనున్నాడు. నవీన్ వైదొలగడంతో ఢిల్లీ మేనేజ్‌మెంట్ అషూ మాలిక్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

# భారత షూటర్ల పతకాల పంట.. షోరాన్‌కు పసిడి, తోమర్‌కు సిల్వర్ మెడల్

జకర్తాలో జరుగుతున్నఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్‌లో భారత షూటర్లు పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ విభాగంలో వరుణ్ తోమర్, అర్జున్ సింగ్ చీమా, ఉజ్వల్ మాలిక్ బృందం పసిడి పతకం కొల్లగొట్టింది. తాజాగా అఖిల్ షోరాన్, ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్‌లు పసిడి, వెండి పతకంతో మెరిశారు. శుక్రవారం జరిగిన 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ ఈవెంట్‌లో షోరాన్ 460.2 పాయింట్లుతో విజేతగా నిలవగా.. టోక్యో ఒలింపిక్స్‌లో అదరగొట్టిన తోమర్ 459.0 పాయింట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మూడో స్థానంలో నిలిచిన థాయ్‌లాండ్‌కు చెందిన థొంగ్ఫాఫుమ్ వొంగ్‌స్కాడీ కాంస్య పతకం అందుకున్నాడు. అఖిల్ షోరాన్, తోమర్ ద్వయం స్వప్నిల్ కుశాలేతో కలిసి టీమ్ విభాగంలో పసిడి వెలుగులు విరజిమ్మింది.



ఫైనల్లో చైనా, కొరియా బృందాన్ని ఓడించి అగ్రస్థానంలో నిలిచింది. ఇక వ్యక్తిగత విభాగంలో తోమర్ మూడో స్థానానికి పరిమితమవగా.. షోరాన్ ఆరో స్థానంతో నిరాశ పరిచాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**